# మానవ వికాస వేదిక, తెలంగాణ

## ప్రథమ రాష్ట్రమహాసభలకు

## ఆహ్వానం

**సమయం: 2015 సెప్టెంబర్ 12,13 తేదీలు**
**వేదిక: యూత్ హాస్టల్ సమావేశమందిరం, సికింద్రాబాద్ బోట్స్‌క్లబ్ ప్రక్కన బుద్ధ భవన్ వెనుక, హైదరాబాద్.**

మిత్రులారా!

మానవ వికాసవేదిక (మా.వి.వే.) తొలిసారిగా తెలంగాణరాష్ట్ర మహాసభలను నిర్వహించుకుంటున్నది. 2004 సెప్టెంబర్ 12న హైదరాబాద్‌లో ఆవిర్భవించిన ఈ సంస్థ, 11 ఏళ్ల తర్వాత, అదే నెలలో అదే రోజున మహాసభలను నిర్వహించుకోవటం యాదృచ్ఛికమే. మా.వి.వే పుట్టింది విస్తరించింది కూడా తెలంగాణలోనే, ఉమ్మడి రాష్ట్రంగా వున్నప్పుడు జరుపుకున్న నాలుగు మహాసభలు తెలంగాణలోనే. ఇక్కడి జన జీవన వికాసానికి మానవ వాద ఆవశ్యకత వుందని గుర్తించారు గనుకనే మా.వి.వే.ను జనం అభిమానించారు, ఆదరించారు.

మనిషిని కేంద్రంగా చేసి, వ్యక్తిగత/సామాజిక అభివృద్ధి గురించి ఆలోచించమంటుంది మానవవాదం. “మానవుడే అన్నింటికీ ప్రమాణం” దాని మూలసూత్రం. మనిషి అభివృద్ధిని అడ్డుకునే సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలను ఎత్తిచూపి, వాటివల్ల జన జీవనానికి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన జ్ఞానాన్ని, చైతన్యాన్ని మా.వి.వే. అందిస్తుంది. ఇది ఒక భావ విప్లవ ఉద్యమం. జనం మెదళ్లలో తిష్టవేసిన అభ్యుదయ వ్యతిరేక భావాలను తొలగించి, వారిలో వైజ్ఞానిక స్పృహను, మనో వికాసాన్ని నిరంతరం పెంచటమే భారతీయుని కర్తవ్యమంటున్న రాజ్యాంగ ఆదేశాన్ని అమలుపర్చటమే మా.వి.వే. ఎజెండా.

ఏ ప్రాంత వాసులకైనా ఒక సంస్కృతి వుంటుంది. మతభావనలు పెనవేసుకున్నప్పుడు, ఆ ప్రజల సంస్కృతీ ప్రగతి ప్రశ్నార్థకమవుతుంది. జ్ఞానానికుండాల్సిన ఉన్నతస్థానాన్ని మౌఢ్యం ఆక్రమించుకున్నప్పుడు, మనిషిలో మానవీయత తగ్గి మూఢత్వమే పెత్తనం చేస్తుంది. క్రమంగా, ప్రజా సంక్షేమం కోసం పని చేయాల్సిన సాంఘిక, ఆర్థిక; రాజకీయ సంస్థలు కూడా మూఢనమ్మకాలు, మూఢాచారాలతో ప్రభావితమవుతాయి. ఇది ఏ స్థాయిలో జరిగితే, ఆస్థాయిలో ప్రజాస్వామిక విలువలయిన స్వేచ్ఛ, సమానత, సోదరభావం, సమాన న్యాయం తగ్గిపోతుంటాయి. ఆ విలువల తగ్గుదలతో, చరిత్రలో గతించిపోయిన మధ్యయుగాల నాటి అనాగరిక, రాచరిక పోకడలు పుంజుకుని, కుల స్వామ్యం, ధన స్వామ్యం పాలనా పగ్గాలు చేపడుతాయి. తెలంగాణలో ఇలా జరగరాదని మా.వి.వే. గట్టిగా కోరుకుంటున్నది.

**11 గం॥ల నుండి 1.30 గం॥వరకు**

**ఆహ్వానం** : **బి. రవి** కార్యవర్గ సభ్యులు, మా.వి.వే., మెదక్
**సభాధ్యక్షత** : **ఎన్. స్వరాజ్య లక్ష్మి** సహాయకార్యదర్శి, మా.వి.వే.
**5. అంశం** : **మన కుటుంబ జీవనం ఎలావుంది? ఎలా వుండాలి?**
**వక్త** : **వి. సంధ్య** ప్రగతిశీల మహిళా సంఘం
**6. అంశం** : **తెలంగాణలో మా.వి.వే. కార్యక్రమాలు-దశాబ్దినివేదిక**
**వక్త** : **కె.వి.ఆర్,** ప్రధాన కార్యదర్శి, మా.వి.వే
**సాంస్కృతిక ప్రదర్శన** : **మానవ వికాస కళామండలి**
**వందన సమర్పణ** : **ఝాన్సీ** హ్యూమనిస్ట్ యూత్, హైదరాబాద్

**మ॥ 2.30 గం॥ నుండి సా॥ 5.00 గం॥ల వరకు**

**ఆహ్వానం** : **జె. శ్రీనివాస్** కార్యవర్గ సభ్యులు, మా.వి.వే.
**సభాధ్యక్షత** : **బి. సాంబశివరావు** కోశాధికారి, మా.వి.వే.
**7. అంశం** : **శాస్త్రీయ దృష్టి పెంపుదలకు ఏం చేయాలి?**
**వక్త** : **బాబుగోగినేని** ప్రఖ్యాత హేతువాది
**8. అంశం** : **తెలంగాణరాష్ట్ర నూతన కార్యవర్గ పరిచయం**
**పరిచయకర్త** : **ఇసనాక మురళీధర్** ప్రముఖ హేతువాది
**9. అంశం** : **తీర్మానాలు, భవిష్యత్ కార్యాచరణల ప్రకటన**
**కర్త** : **నూతన ప్రధాన కార్యదర్శి, తెలంగాణ**
**వందన సమర్పణ** : **వి. సాయికృష్ణ** మా.వి.వే. ఆదిలాబాద్

**గమనిక:**

- కొత్త పుస్తకాల ఆవిష్కరణ, పరిచయాలు వుంటాయి.
- భోజన వసతి సౌకర్యాలున్నాయి. ఎవరి ఖర్చులు వారివే.
- సాహిత్య అమ్మకం వుంది.
- మహాసభలకు కనీస వ్యక్తిగత విరాళం: రూ. *200/-*

రూట్: హైదరాబాద్ నుండి టాంక్‌బండ్ మీదుగా సికింద్రాబాద్ వస్తుంటే, టాంక్‌బండ్ దాటగానే బుద్ధభవన్ బిల్డింగ్ వెనుక, మోహన్ మోటార్స్ ప్రక్క రోడ్డులో వెళితే మహాసభల వేదిక “యూత్ హాస్టల్” వస్తుంది. ఫోన్ నెం. *040-27540763 / 9490419044*

**- మహాసభల నిర్వహణ సమితి, తెలంగాణ**

అన్ని వివరాలకు

**కె.వి.ఆర్.** (93900 22200), **Email ID: mvvedika@gmail.com**